క్లుప్తంగా

గిరిజనులకు పోలీసుల చేయూత



సోలార్ లైట్లు, దుప్పట్లు, తదితర సామగ్రితో గ్రామస్తులు

మోతుగూడెం: చేయూత కార్యక్రమంలో భాగంగా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఏరువాడలో గ్రామస్తులకు సోలార్ లైట్లు, దుప్పట్లు, చీరలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఎస్సై వి. సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చింతూరు సీఐ అప్పలనాయుడు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా వైపు వెళ్లొద్దని సూచించారు. సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా సీతారాముల ఆలయ వార్షికోత్సవం



సీతారాములవారికి పూజలు చేస్తున్న భక్తులు

జి.మాడుగుల: కె. కోడాపల్లిలో సీతారాముల ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తెల్లన్న రాజు, మహేష్‌రాజు, సన్నిబాబు, వేతన్న శ్రీను, కృష్ణమూర్తి, పూర్ణచందర్, పంతులు బాలయ్య పాల్గొన్నారు.

భూ రీసర్వేకు సహకరించండి

జి.మాడుగుల: గిరిజన గ్రామాల్లో భూ రీసర్వే ముమ్మరంగా సాగుతోందని తహసీల్దార్ కె. అప్పలస్వామి తెలిపారు. పెదలోచలి, వంతాల పంచాయతీల్లో పాచిలి, చోలంపుట్టు గ్రామాల్లో గురువారం భూ రీసర్వే చేశారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ భూ రీసర్వే కార్యక్రమానికి ప్రజలు సహరించాలని సూచించారు. దీనివల్ల భూ తగదాలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 12 గ్రామాల్లో భూ రీసర్వే చేశామన్నారు. పెదలోచలి సర్పంచ్ చిన కుమారి, వీఆర్వో అన్నపూర్ణ పాల్గొన్నారు.

పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం



మొక్కలు నాటుతున్న సర్పంచ్ మంగా బొజ్జయ్య

రంపచోడవరం: పచ్చదనంలో ఆహ్లాద వాతావరణం ఏర్పడుతుందని, ఇందు కోసం అందరూ మొక్కలు నాటాలని సర్పంచ్ మంగా బొజ్జయ్య తెలిపారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా స్థానిక చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద మొక్కలు నాటారు. ఉప సర్పంచ్ వీఎం కన్నబాబు, వార్డు సభ్యులు వెంకటరావు, పాపలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎస్.రమేష్ పాల్గొన్నారు.

లెసన్ ప్లాన్ పక్కాగా అమలు



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈవో ప్రసాద్

చింతపల్లి రూరల్: విద్యార్థులకు లెసన్ ప్లాన్ ఆధారంగా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించాలని ఎంఈవో పనసల ప్రసాద్ తెలిపారు. మండలంలోని చౌడుపల్లి, పెంటపాడు, అంతర్ల ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆయన తనిఖీ చేశారు. లెసన్ ప్లాన్‌తోపాటు, ఉపాధ్యాయుల డైరీ, విద్యార్థులు రాసిన నోట్ బుక్స్, వర్క్ బుక్‌లను పరిశీలించారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించి ప్రత్యేక బోధన అందించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెచ్‌ఎంలు వనుపరి సామ్యూల్, చిట్టినాయుడు పాల్గొన్నారు.

లింగాపురం గ్రామానికి వెళ్లిన తొలి ఎమ్మెల్యే

- గడప గడపకు కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకున్న భాగ్యలక్ష్మి



లింగాపురంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు: పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి సాహసం చేశారు. ఇప్పటి వరకు ఎమ్మెల్యే స్థాయి నేతలు వెళ్లని ఆ గ్రామానికి ఎంపీపీ బడుగు రమేష్ ద్విచక్ర వాహనంపై కొంతదూరం, ఆ తర్వాత ఆమె నడిచి వెళ్లారు. కొండలు ఎక్కాల్సి వచ్చినా వెనకడుగు వేయలేదు. గురువారం చిట్టింపాడు పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా గోపవరం నుంచి లింగాపురం గ్రామానికి నడిచి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాలుగు గ్రామాల్లో 285 గడపలను ఆమె సందర్శించారు. లింగాపురం రోడ్డు సమస్యను పరిష్కరిస్తామన్నారు. గ్రామస్తులు శ్రమదానంతో కొంత వరకు రోడ్డు వేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. గోపవరంలో గ్రామస్తులు వర్షాకాలంలో పడుతున్న అవస్థలను వివరించారు. కొండకాలువ నుంచి వచ్చే నీరు మొత్తం గ్రామంలో నుంచి వెళ్తుందన్నారు. ఇళ్లు చెమ్మగా మారిపోవడంతో కనీసం పడుకునేందుకు అవకాశం లేదని వాపోయారు. ఈ సమస్య పరిష్కరించాలని కోరారు. దీన్ని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. జెడ్పీటీసీ వారా నూకరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, పీఏసీఎస్ చైర్మన్ అప్పన గజ్జయ్యదొర, డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు, చిట్టింపాడు సర్పంచ్ నేమాని నూకాలమ్మ, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, చింతపల్లి ఏఎంసీ చైర్మన్ జె. రాజులమ్మ, పార్టీ మండలాధ్యక్షుడు జల్లి బాబులు, ఏఎంసీ డైరెక్టర్ అచ్యుత్, నేతలు లక్ష్మణరావు, ఉల్లి రామ్మూర్తి, సర్పంచ్‌లు పాట్టిక భవానీ, రావుల వెంకటలక్ష్మి, రాజకుమారి, రాజబాబు, బూత్ కమిటీ కన్వీనర్ పి. పోతురాజు, బూదరాళ్ల మాజీ సర్పంచ్ ఎస్. సూరిబాబు, వనంబాబు, సుధాకర్, సడ్డా సావిత్రి, నూకరాజు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన



పెదబయలు: గోమంగిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పెదబయలు: కుష్టు వ్యాధి నివారణకు ముందస్తుగా మేల్కోవాలని గోమంగి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం. కిరణ్‌కుమార్ అన్నారు. గోమంగిలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: స్థానిక కేజీబీవీ విద్యార్థినులకు దుంబ్రిగుడ వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రాంబాబు మాట్లాడుతూ శరీరంపై స్పర్శ లేని మచ్చలు ఉంటే, వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చర్మంపై రాగి రంగు మచ్చలు, నొప్పితో కూడిన నరాలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రిన్సిపాల్ సుజాత పాల్గొన్నారు.

మారేడుమిల్లి: బోదులూరు పీహెచ్‌సీ పరిధిలో డాక్టర్లు సుబ్రహ్మణ్యం, సంతోష్ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్‌వీ రమాదేవి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతోందని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. గురువారం పెదలబుడు పంచాయతీలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా పోటీలపై ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాలన్నారు. యువతకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ఎంపీపీ ఉషారాణి, ఏఎంసీ చైర్మన్ రాజారమేష్, సర్పంచ్‌లు సుస్మిత, దాసుబాబు, నాయకులు రఘునాథ్, యాసిన్, కిరణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ గుజ్జా విజయ

కూనవరం: విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ఇష్టపడి చదివితే ప్రథమ శ్రేణి సొంతం చేసుకోవచ్చని జెడ్పీటీసీ గుజ్జా విజయ సూచించారు. మర్రిగూడెం జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు జగనన్న విద్యాభారతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. సర్పంచ్ సోయం రామయ్య, హెచ్‌ఎం చంద్రయ్య, సచివాలయ కన్వీనర్లు కె. సర్వేశ్వరరావు, చిలకం లక్ష్మణ్, చిచ్చడి మంజుల, బేతి ముత్తయ్య, విద్యా కమిటీ చైర్మన్ మరియమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల జోలికి పోవద్దు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసు లోవకుమారి

వై.రామవరం: ప్రతి ఒక్కరూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని చామగడ్డ సచివాలయ మహిళా పోలీసు ఆర్. లోవకుమారి సూచించారు. గురువారం జంగాలతోటలో ప్రజలకు ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సారా తాగి ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దన్నారు. జూదం, కోడి పందేలు వంటి వాటి జోలికి పోయి ఇల్లును గుల్ల చేసుకోవద్దన్నారు. ఎక్కువ కూలి సొమ్ముకు ఆశపడి గంజాయి అక్రమ రవాణాదారులకు సహకరించి జైలు పాలవ్వవద్దని సూచించారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. మహిళలు దిశతో రక్షణ పొందాలన్నారు. ఏసమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

గిరిజనుల కష్టనష్టాల్లో అండగా ఉంటాం



బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శిస్తున్న ఎంపీపీ

హుకుంపేట: గిరిజనుల కష్టనష్టాల్లో అండగా ఉంటామని ఎంపీపీ కూడా రాజుబాబు హామీ ఇచ్చారు. గురువారం తీగలవలస పంచాయతీ గరుడాపల్లిలో కిల్లో రాంబాబు అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. అతడు పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.వి విశ్వేశ్వరరావు, ఎంపీటీసీలు కొర్ర నాగరాజు, సంబాయి కొండమ్మ, జిల్లా యువజన విభాగం కార్యదర్శి పెలమల రమేష్ పాల్గొన్నారు.

కేజీహెచ్‌కు వెళ్లి పింఛన్ అందజేత



హుకుంపేట: మండలంలోని గడికించుమండ గ్రామానికి చెందిన ఓలేసు సొల్లమ్మ అనే వృద్ధురాలు విశాఖ కేజీహెచ్‌లో కొద్ది రోజులుగా చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ వలంటీర్ శివరామ్ అక్కడకు తన సొంత ఖర్చులతో వెళ్లి గురువారం ఆమెకు పింఛన్ అందించి తన మానవత్వం చాటుకున్నాడు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సబ్సిడీ



అవగాహన కల్పిస్తున్న గిరిజన యువ ప్రగతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు సింహాచలం

పాడేరు రూరల్: ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు నిరుద్యోగ గిరిజన యువత ముందుకు రావాలని ఎంపీడీవో కె.సాయినవీన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం(పీఎంఎఫ్‌ఎంఈ) ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గిరిజన నిరుద్యోగ యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ యూనిట్లు నెలకొల్పే గిరిజన నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం 35 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. గిరిజన యువ ప్రగతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు కుర్రబోయిన సింహాచలం మాట్లాడుతూ యూనిట్లు నెలకొల్పేందుకు తమ సంస్థ అన్ని రకాల తోడ్పాటు అందిస్తుందన్నారు. గిరిజనులు తయారు చేసిన చేసిన ఉత్పత్తులకు ఎస్‌వీఎం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ద్వారా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో కుర్రబోయిన విశ్వనాథం, జనరల్ మేనేజర్ కె.రమేష్ పాల్గొన్నారు.

8 నుంచి కొండగోకిరిలో వాలీబాల్ పోటీలు

కొయ్యూరు: కొండగోకిరిలో ఈ నెల 8వ తేదీ నుంచి దివంగత బీజేపీ నేత లోకుల గాంధీ స్మారక వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని గ్రామాన్ని దత్తత తీసుకున్న మురళీకృష్ణ, గోకిరి యువసైన్యం సభ్యులు గురువారం తెలిపారు. ఇందులో విజేతగా నిలిచిన జట్టుకు రూ.30 వేలు, రన్నర్‌కు రూ.15 వేలు ఇస్తామన్నారు. ఈ టోర్నమెంట్‌ను ఎన్ స్వామి, దిలీప్, రాజేష్, లవకుశ నిర్వహిస్తారన్నారు. లోకులగాంధీ ట్రస్టు చైర్మన్ లోకుల రమేష్ పాల్గొంటారన్నారు. యువసైన్యం అధ్యక్షుడు కె. రాజు, సభ్యులు మనోజ్, కిశోర్, అర్జున్ రాజు, పండు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

రాజవొమ్మంగి: స్థానిక షిర్డీసాయిబాబా మందిరంలో గురువారం పేదలకు అన్నదానం జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. సినీ వర్ధమాన గాయని చాగంటి సాహితి, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి విరాళం అందజేశారని ఆలయ కమిటీ తెలిపింది.

ఉపాధి పనులపై గ్రామసభ

కొయ్యూరు: ఆడాకులలో గురువారం ఉపాధి హామీ పనుల గ్రామసభ నిర్వహించారు. అక్కడ వీఆర్పీపై ఇది వరకు అనేక ఆరోపణలు వచ్చాయి. స్థానికంగా లేనివారు, విద్యార్థుల పేరిట పనులు చేయించారని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో దీనిపై అప్పట్లో చింతపల్లి క్లస్టర్ ఏపీడీ రామారావు వచ్చి విచారణ నిర్వహించారు. కొన్ని నిజాలు బయటకు వచ్చాయి. ఆమెపై నివేదిక తయారు చేసి పీడీకి ఇచ్చారు. తాజాగా జరిగిన ఆడిట్‌లోను లోపాలు బయటపడ్డాయి.

గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో సీమంతాలు



గర్భిణులకు సీమంతాలు జరుగుతున్న దృశ్యం

రాజవొమ్మంగి: వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో గురువారం సూరంపాలెంలో గర్భిణులకు సీమంతాలు జరిగాయి. సూరంపాలెం గ్రామ సమాఖ్య (వీవో) లీడర్లు జర్తా లక్ష్మీకాంతం, లోవ మంగలక్ష్మి, పద్మ, వీవోఏ గౌరీ పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్త సత్యవతి, ఆశ చెల్లయమ్మ కార్యక్రమాలను పర్యవేక్షించారు. సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, పీహెచ్‌సీల్లో లభిస్తున్న ప్రసూతి, వైద్యసేవలు పొందాలని అవగాహన కల్పించారు. మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ వలంటీరు మానవతా దృక్పథం



బాధిత కుటుంబానికి సహాయం అందిస్తున్న గ్రామ వలంటీరు ఆనందబాబు

వై.రామవరం: పి. యర్రగొండ గ్రామ సచివాలయం పరిధి కోకితగొందిలో బాధిత గ్రామ వలంటీరు ఆర్‌వీవీ సత్యనారాయణరెడ్డి కుటుంబానికి గురువారం తోటి వలంటీరు ఆనందబాబు సాయం చేశారు. బుధవారం సత్యనారాయణ రెడ్డి పూరిల్లు అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన విషయం విదితమే. సర్వం కోల్పోయిన తోటి వలంటీరుకు మానవతా దృక్పథంతో నిత్యావసర వస్తువులు, నగదు అందజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి



పైపులైను పరిశీలిస్తున్న ఎంపీటీసీ ఆనంద్‌కుమార్

అరకులోయ రూరల్: సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పెదలబుడు మేజర్ పంచాయతీ అరకులోయ టౌన్ షిప్ ఎంపీటీసీ సభ్యుడు దురియా ఆనంద్‌కుమార్ తెలిపారు. గురువారం టౌన్‌షిప్ పరిధి జెడ్పీ కాలనీ కంఠబంసుగూడ, కొండ వీధి ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పైపులైన్లు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ లేదని సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సంక్షేమ పథకాలతో పేదల ఆర్థికాభివృద్ధి

రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి



నందిగామలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

ఎటపాక: అర్హులైన పేదలు సంక్షేమ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. గురువారం నందిగామ గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు పాలన చేరువ చేశారన్నారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు, సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పాలన అందిస్తున్నామని వివరించారు. సర్పంచ్ బేబి, ఎంపీపీ కాక కామేశ్వరి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తాని కొండ వాసు, సొసైటీ చైర్మన్ ఆకుల రామారావు, నాయకులు గోసు ప్రశాంత్, దామెర్ల రేవతి, లక్ష్మణరావు, గుడపర్తి నాగేశ్వరావు, చిన్ని, రంబాల నాగేశ్వరావు, వెంకటేశ్వరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నేడు చినార్కూరులో గడప గడపకు

కూనవరం: చినార్కూరు సచివాలయం పరిధిలో శుక్రవారం ఉదయం పది గంటలకు గడప డపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, కార్యదర్శి పునుగుపాటి భరతమూర్తి గురువారం తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ట్రైకార్ చైర్మన్‌కు ఎస్టీ కమిషన్ చైర్మన్ పరామర్శ

సాక్షి,పాడేరు: మండలంలోని సూకురుపుట్టులో ఇటీవల మాతృ వియోగం కలిగిన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబును రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు, ఇతర నేతలంతా గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు, ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, కొర్రా రామలక్ష్మి, పాడేరు ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, బీఎస్‌ఎన్‌ఎల్ సలహా మండలి సభ్యుడు త్రినాథ్, మాజీ జెడ్పీటీసీ కొర్రా కాసులమ్మ, సర్పంచ్‌లు రేగం రమేష్, వెంకటరావు, మాజీ సర్పంచ్‌లు పాంగి చిన్నారావు, అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి



రాజవొమ్మంగి పాఠశాలలో టెస్ట్ స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేస్తున్న దృశ్యం

రాజవొమ్మంగి: పది విద్యార్థులు పరీక్షలకు సులువుగా సన్నద్ధమయ్యేలా ప్రభుత్వం అందజేస్తున్న జగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ ఒడుగుల జ్యోతి కోరారు. గురువారం జడ్డంగి, రాజవొమ్మంగి జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆమె టెస్ట్ స్టూడెంట్స్‌కు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. మండలంలోని పది పాఠశాలల్లో 482 మంది విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ అందజేసినట్టు ఎంఈవో తాతబ్బాయిదొర తెలిపారు. ఎంపీడీవో బాపన్నదొర, సొసైటీ చైర్మన్ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, వైస్ ఎంపీపీ చంద్రరాణి, ఎంపీటీసీ గంగదుర్గ, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, హెచ్‌ఎం శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు తాతారావు, శాంతకుమారి పాల్గొన్నారు.

గొర్రెలు,మేకలకు పి.పి.ఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి



దారపల్లిలో గొర్రెకు పి.పి.ఆర్ వ్యాక్సిన్ వేస్తున్న పశు వైద్య సిబ్బంది

పాడేరు రూరల్: జీవాలకు సీజనల్‌గా వచ్చే వ్యాధులపై పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాజా రవి కుమార్ సూచించారు. జి.ముంచంగిపుట్టు పంచాయతీ జల్లిపల్లిలో మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు. మేకలు, గొర్రెలు, పశువులకు టీకాలు వేశారు. వాటి చెవులకు ట్యాగ్‌లు వేశారు. సర్పంచ్ కిల్లో ఈశ్వరమ్మ, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ శ్రీధర్ బాబు, ఉప సర్పంచ్ అనిత, పశువైద్యాధికారి వి.వి. సతీష్, ఎల్‌ఎస్‌ఏ సురేష్, వెటర్నరీ అసిస్టెంట్లు కొండబాబు, శ్రీను పాల్గొన్నారు.

56 గొర్రెలకు, మేకలకు పి.పి.ఆర్ వ్యాక్సిన్

ముంచంగిపుట్టు: కించాయిపుట్టు పంచాయతీ దారపల్లిలో గురువారం పి.పి.ఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. 56 గొర్రెలకు, మేకలకు పి.పి.ఆర్(చిన్న పారుడు వ్యాధి నివారణ టీకాలు) వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి భాస్కరరావు మాట్లాడుతూ చిన్న పారుడు వ్యాధి వల్ల నోటిలో పుండ్లు, ముక్కు నుంచి చీము రావడం, జ్వరం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉంటే వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ నెల 28 తేదీ వరకు 27,300 జీవాలకు వ్యాక్సిన్ వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్ సుభాష్‌చంద్ర, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాకరపాడు కళాశాలకు థియరీ పరీక్ష కేంద్రం

- ఇంటర్ విద్యార్థులకు తప్పిన ఇక్కట్లు



కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాల

కొయ్యూరు: కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాలకు ఇంటర్మీడియట్ బోర్డు థియరీ పరీక్ష కేంద్రాన్ని మంజూరు చేసింది. ఐదేళ్ల తర్వాత ఈ కేంద్రాన్ని పునరుద్ధరించింది. అప్పట్లో సాంకేతిక కారణాలు చూపించి కేంద్రాన్ని రద్దు చేశారు. పునరుద్ధరించాలని ఇక్కడ ప్రజాప్రతినిధులు ఇంటర్ బోర్డు కమిషనర్‌ను కోరారు. కిందటి సంవత్సరం పరీక్ష కేంద్రం ఇచ్చేందుకు విశాఖ ఆర్ఐవో వచ్చారు. అప్పటికే గడువు ముగిసిపోవడంతో కేంద్రం మంజూరు చేయలేదు. దీంతో విద్యార్థులు ఇక్కడకు 23 కిలోమీటర్ల దూరంలో కృష్ణాదేవిపేట వెళ్లి పరీక్షలు రాయడం ఇబ్బందికరంగా మారింది. దీంతోపాటు కొత్త జిల్లాలో దగ్గర్లో ఎక్కడా పరీక్ష కేంద్రం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం మంజూరుతో రోజుకు 171 నుంచి 221 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇక్కడ బాలుర కళాశాలలో బాలికలకు అవకాశం ఇచ్చారు. దీంతోపాటు కేజీబీవీలో ఎంపీసీ మొదటి, ద్వితీయ సంవత్సరం బాలికల కష్టాలు తీరనున్నాయి. దీనిపై కళాశాల ప్రిన్సిపాల్ సత్యరాజ్ మాట్లాడుతూ ఇక్కడ కళాశాలకు థియరీ పరీక్ష కేంద్రం మంజూరైందన్నారు. పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

రేపు సీతారాముల విగ్రహాల ప్రతిష్ట



రాజవొమ్మంగిలో సీతారాముల వారి విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

రాజవొమ్మంగి: సుబ్బంపాడు రామాలయంలో శనివారం సీతారామాంజనేయ స్వామివార్ల విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు వారు గురువారం భజనలు చేస్తూ మండలంలోని గ్రామ గ్రామానా శ్రీరామ పట్టాభిషేకం విగ్రహాలను వైభవంగా ఊరేగించారు. శుక్రవారం మధ్యాహ్నం విఘ్నేశ్వరుని పూజ, పుణ్యాహవచనం, రక్షా బంధన తదతర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం భారీ అన్నసమారాధన ఉంటుందని తెలిపారు.